జస్టిస్ వర్మ ఇంట్లో నోట్ల గుట్టలు నిజమే





త్రిసభ్య విచారణ కమిటీ నిర్ధారణ
విధుల నుంచి తప్పించాలని సిఫార్సు
› 7



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శుక్రవారం FRIDAY 20.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 15 ‖ సంచిక (Issue): 15 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

శుక్రవారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-53. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి ఉదయం 9-49 వరకు, తదుపరి దశమి. నక్షత్రం: రేవతి రాత్రి 9-45 వరకు. వర్జ్యం: ఉదయం 10-29 నుంచి పగలు 11-59 వరకు. రాహుకాలం: ఉదయం 10-39 నుంచి పగలు 12-17 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-21 నుంచి ఉదయం 9-13 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-43 నుంచి పగలు 1-36 వరకు. అమృతకాలం: రాత్రి 7-29 నుంచి రాత్రి 8-59 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీలు ఇచ్చి, ఏపీ ఎన్ని నీళ్లయినా దోచుకుపోవచ్చునని ఎట్లా మాట్లాడుతవ్?

## " బాబుకు దాసోహం

# రేవంత్ ద్రోహం

- రేవంత్.. బనకచర్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు మాట్లాడ్తవా?
- నీకు బ్యాగుల గురించే తప్ప.. బేసిక్స్, బేసిన్స్ తెల్వయ్
- బూతులు వాగినట్టు కాదు.. నీళ్ల గురించి మాట్లాడుడు!
- దేవాదుల, బనకచర్ల ఎక్కడున్నయో తెలవని మూర్ఖుడివి
- 968 టీఎంసీలకు ప్రాజెక్టులను డిజైన్ చేసింది తెలంగాణ
- 946 టీఎంసీలకు సీడబ్ల్యూసీ ఇప్పటికే అనుమతిచ్చింది
- మన హక్కులుండగా.. వెయ్యి టీఎంసీలెట్ల అడుగుతవ్?
- కృష్ణా జలాల్లో 763 టీఎంసీల కోసం కొట్లాడుతున్నం
- 500 టీఎంసీలు ఇస్తే చాలని చెప్పడానికి నువ్వెవరు?
- తమ్మిడిహట్టి వద్ద గ్రావిటీతో నీళ్లు వస్తాయడం అవివేకం
- పదేండ్లలో 31.5 లక్షల ఎకరాలు స్థిరీకరించిన కేసీఆర్
- ఏడాదిన్నరలో ఒక్క ఎకరానికైనా నీళ్లివ్వలేని ఘనుడివి!
- అవగాహనారాహిత్యంతో కేసీఆర్‌పైనే నిందలేస్తావా?
- ఉద్యమకారుల చరిత్ర మాది.. నీదంతా ద్రోహచరిత్ర
- ముఖ్యమంత్రిపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్



## మన నీళ్లపై హక్కులు రాసివ్వడానికి రాష్ట్రం నీ జాగీరా రేవంత్?

### నీ అజ్ఞానం, మూర్ఖత్వంతో తెలంగాణకు తరతరాల నష్టం: హరీశ్

**సీఎం రేవంత్‌కు బ్యాగులపై ఉన్న నాలెడ్జ్ బేసిన్‌లపై లేదు. అందుకే దేవాదుల, బనకచర్ల ఎక్కడ, ఏ బేసిన్లలో ఉన్నయో తెలుస్తలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉన్నదని అధికారులను అడుగుతున్నడు. నల్లమల తెలంగాణకే చెందుతదా అంటడు.. ఇంత బాధ్యతలేని, అవగాహన లేని, సోయిలేని వ్యక్తి మన ముఖ్యమంత్రిగా ఉండటం దౌర్భాగ్యం. అజ్ఞానంతో ఆయన తెలంగాణకు చేస్తున్న ద్రోహానికి ఉరి తీసినా తప్పలేదు.**

**2020, అక్టోబర్ 2న అప్పటి కేంద్ర జలవనరుల మంత్రికి కేసీఆర్ లేఖ రాసిండ్రు. గోదావరిలో 968 టీఎంసీలు అప్పటికే కేటాయించిండ్రు. అందులో 946 టీఎంసీలకు అన్ని అనుమతులు సాధించినం. 3000 టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నయని సీడబ్ల్యూసీ చెప్తున్నందున.. వరద జలాల్లోనూ తెలంగాణకు 1950 టీఎంసీలు కావాలని కేసీఆర్ కోరిండ్రు. మా లెక్క ఇట్లుంటే రేవంత్ మాత్రం 1000 టీఎంసీలు చాలని మన హక్కులను ఆంధ్రాకు అప్పగిస్తున్నరు. కృష్ణాలోనూ అంతే. 750 టీఎంసీల నీళ్లు రావాలని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదించినం. అడిగినంత ఇయ్యకపోతే 763 టీఎంసీల కోసం సుప్రీంకోర్టుకు పోయినం. అఫిడవిట్ దాఖలు చేసినం. ఇప్పుడు రేవంత్ కృష్ణా జలాల్లో 500 టీఎంసీలు చాలు అంటున్నడు. బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఇంత అజ్ఞానంతో ముఖ్యమంత్రే మాట్లాడితే మన వాదనకు విలువ ఉంటదా?** -హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 19 (నమస్తేతెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ నీళ్ల ద్రోహి అని, గోదావరి, కృష్ణానీటి హక్కులను చంద్రబాబుకు ధారాదత్తం చేస్తున్నారని, గురువుకు దాసోహమంటూ రాష్ట్రానికి శఠగోపం పెడుతున్నారని ఆయన అంతులేని అజ్ఞానం.. మూర్తీభవించిన మూర్ఖత్వంతో రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'రేవంత్‌రెడ్డి నల్లమల పులిబిడ్డ కాదు.. వెకిలిమాటల వట్టి వెర్రి బిడ్డ' అని దెప్పిపొడిచారు . సీఎంకు బ్యాగులపై ఉన్న నాలెడ్జ్ బేసిన్లపై లేదని, అందుకే దేవాదుల, బనకచర్ల ప్రాజెక్టులు ఏ బేసిన్లలో ఉన్నాయో ఆయనకు తెలియడం లేదని చురకలంటించారు. రేవంత్ అజ్ఞానాన్ని అర్థం చేసుకోవచ్చు గాని, ఆయన విషపూరిత వికృతాన్ని మాత్రం అర్థం చేసుకోలేమని విమర్శించారు. మొన్న అన్ని పార్టీల ఫ్లోర్‌లీడర్ల సమావేశంలో బనకచర్లను అడ్డుకోవాలని బీఆర్‌ఎస్ ఎంపీ రవిచంద్ర అడిగితే సూటిగా సమాధానం ఇవ్వకుండా బోడిగుండుకు, మోకాలికి ముడిపెట్టే ప్రయత్నం చేశారని, మిడిమిడి జ్ఞానంతో దేశం ముందు మన పరువుతీశారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్లను ఆరు నెలల నుంచి కడుతున్నా ఉత్తరాల మీద ఉత్తరాలు రాస్తూ కేంద్ర ఆర్థిక, జల్‌శక్తి శాఖల మంత్రులను కలుస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏం చేస్తున్నారని నిలదీశారు. బనకచర్లపై తాను ప్రెస్‌మీట్ పెట్టి మొద్దునిద్ర లేపితేగాని ఉత్తమ్‌కు సోయి › 2వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 72 | 93 | 167 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 115 | 190 |

Conditions Apply.
Issued in the interest of consumers


## జలహక్కులు ఏపీకి తాకట్టు!

- గోదావరి, కృష్ణాలో కలిపి 1500 టీఎంసీలు చాలన్న రేవంత్‌రెడ్డి
- ఆపై జలాలను ఏపీ తరలించుకుపోయినా అభ్యంతరం లేదన్న సీఎం
- చంద్రబాబును ఒప్పించి ఎన్వోసీ ఇప్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి › 3
- బనకచర్ల కంటే మూసీ నదిపైనే మక్కువ చూపిన రేవంత్ బృందం

## 'బాబ్లీ' బాబు.. బనకచర్ల డాబు

### రెండు కండ్ల చంద్రబాబు.. రెండు నాల్కలు!

- సముద్రంలో కలిసే వృథా నీళ్లతోనే బనకచర్ల అంటున్న ఏపీ సీఎం
- రెండు వేల టీఎంసీల్లో కేవలం 200 టీఎంసీలే వాడుకుంటారట
- అదే నిజమైతే 2.7 టీఎంసీల బాబ్లీని ఎందుకు వ్యతిరేకించినట్టు?

› 5

## ఈటల ప్రశ్నకు జవాబేది సీఎం?

- కాళేశ్వరానికి క్యాబినెట్ ఆమోదం ఉన్నదన్న రాజేందర్
- నాటి క్యాబినెట్‌లో ఉన్న ఇప్పటి నీ మంత్రులను అడుగు
- ఆమోదం లేకుండా భారీ ప్రాజెక్టు ఎలా కడతారని ప్రశ్న
- ఏ ప్రభుత్వమైనా ప్రజల కన్నీళ్లు తుడవాలేగాని › 3
- రేవంత్ సర్కారు ప్రజలను కన్నీళ్లు పెట్టిస్తున్నదని ఫైర్








ఫోక్స్‌వ్యాగన్ వర్టస్.
భారతదేశంలో నంబర్ 1 ప్రీమియం సెడాన్ 3 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.
టైగున్ మరియు వర్టస్ లపై వేడుక ప్రయోజనాలను పొందండి

Acclaimed 7-speed DSG and 6-speed manual transmission options
Segment-first ventilated electric twin front seats | Exceptional sound with inbuilt Amplifier and Subwoofer
Superior build quality with 4-year warranty | 6 airbags as standard

GLOBAL NCAP | 4EVER CARE** 4 year Standard Warranty, 4 year Road Side Assistance, 3 Free Services | Exchange through Certified Pre-Owned | Additional Scrappage Benefits*** | Available across GeM, CSD & KPKB | Call 1800 102 0909 | volkswagen.co.in

Images are for representation purpose. The dark shade on the glass is due to the lighting effect. Features and accessories shown may not be part of the standard equipment and are subject to change without prior notice. The actual car colour may vary. ^Total benefits up to ₹ 2 20 000 applicable on Taigun GT Plus DSG Chrome (VIN24), inclusive of all benefits including dealer benefits. ^^Additional celebratory loyalty benefit of ₹ 50 000 applicable over and above total benefits and at the sole discretion of the dealer. Corporate and loyalty benefits cannot be clubbed. 1% cess extra for Kerala. **Labour charges free for service applicable on mileage of 1 000, 7 500 and 15 000 kilometers. ***Additional scrappage benefits up to ₹ 20 000.

Authorised Dealers: **Volkswagen Hitec City:** 8588821702; **Volkswagen Deccan (L B Nagar):** 9160680000; **Volkswagen Secunderabad (Neredmet):** 9873484014; **Volkswagen Hyderabad (Banjara Hills):** 9121391213; **Volkswagen Hyderabad (Gachibowli):** 8588821702; **Volkswagen Kompally:** 8645322091; **Volkswagen SP Road:** 9873484014; **Volkswagen Somajiguda:** 9121391213; **Volkswagen Kukatpally:** 7799996272; **Volkswagen Mehdipatnam:** 9160680000